క్లుప్తంగా

పైప్‌లైన్ పనులను అడ్డుకున్న కాలనీవాసులు

చైతన్యపురి: కాలనీలో తాగునీరు అందించే పైప్ లైన్ నుంచి కమర్షియల్ కాంప్లెక్స్‌కు నీటి కనెక్షన్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండగా కాలనీవాసులు అడ్డుకున్నారు. వివరాలు...గడ్డిఅన్నారం డివిజన్ శ్రీనగర్ కాలనీలో ఇటీవల బాక్స్ డ్రైన్ పనుల కోసం రోడ్డు తవ్వకాలు జరపగా తాగునీటి పైప్‌లు ధ్వంసమయ్యాయి. వాటర్‌వర్క్స్ అధికారులు నూతన పైప్‌లైన్ వేసి ఇంటింటికీ కనెక్షన్లు పునరుద్ధరిస్తున్నారు. అయితే నూతనంగా కాలనీవాసుల అవసరాల కోసం వేసిన ఆరు అంగుళాల పైప్‌లైన్‌కు అదే కాలనీలోని ఓ కమర్షియల్ కాంప్లెక్స్‌కు కనెక్షన్ ఇచ్చేందుకు రోడ్డు తవ్వారు. గమనించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, శ్రీనివాస్, గజం గుర్నాధం పనులను అడ్డుకున్నారు. ఇప్పటికే కాలనీలో తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇదే పైప్‌లైన్‌కు కమర్షియల్ భవనానికి కనెక్షన్ ఇస్తే ఎలా అని వాటర్‌వర్క్స్ మేనేజర్ రజితను నిలదీశారు. కమర్షియంల్ భవనానికి కాలనీలోకి వచ్చే పైప్‌లైన్‌కు బదులు మెయిన్ లైన్ నుంచి ఇవ్వాలని కోరారు.

సమస్యలు ఏకరువు పెట్టిన బాలదానమ్మ బస్తీవాసులు

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ బాలదానమ్మబస్తీలో మంగళవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తాగునీరు లోప్రెషర్‌తో సరఫరా అవుతోందని, బస్తీ దవాఖానా వద్ద చెత్తను తొలగించాలని, చెట్ల కొమ్మలు కరెంట్ వైర్లపై పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అర్ధరాత్రి అల్లరి మూకలతో ఇబ్బందులు పడుతున్నామని, వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉందని తెలియజేశారు. స్ట్రీట్‌లైట్లు, డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. బస్తీవాసులు చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో బస్తీవాసులు యాదగిరి, లక్ష్మణ్, సాయిలు, గణేష్, మాణిక్యం, మురళీమోహన్, మధుకర్, గణేష్, నాగేష్, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఆదర్శనీయం

చంపాపేట: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయంగా ఉన్నాయని పార్టీ సీనియర్ నాయకుడు నల్లా రఘుమారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ చౌరస్తాలో భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, సుంకోజు కృష్ణమాచారి, గోపాల్ ముదిరాజ్, నిషికాంత్‌రెడ్డి, జంగయ్య, శేఖర్‌రెడ్డి, గోకుల సరోజా, రోజారెడ్డి, అనసూయ, విజయలక్ష్మి, సత్యప్రకాష్ పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న నాయకులు నల్లా రఘుమారెడ్డి

ఇప్పటికి రూ.66.34 కోట్లు వసూలు

- 'ఎర్లీబర్డ్' పన్ను వసూలు లక్ష్యం రూ.105.62 కోట్లు
- ఇంకా వసూలు కావాల్సింది రూ. 39.34 కోట్లు
- ఈ నెలాఖరుతో ముగియనున్న 'ఆఫర్'

ఎల్‌బీనగర్: ఆస్తి పన్ను చెల్లింపుదారులకు జీహెచ్‌ఎంసీ ప్రకటించిన 5 శాతం రాయితీ ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో భవన యజమానులు ఒకేసారి పన్ను చెల్లిస్తే జీహెచ్‌ఎంసీ రాయితీని ప్రకటించిన నేపథ్యంలో ఎల్‌బీనగర్ జోనల్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లింపుదారులు పన్ను చెల్లించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరం ఎర్లీబర్డ్ కింద.రూ.105.62 కోట్ల ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యంగా అధికారులు పెట్టుకున్నారు. ఇప్పటి వరకు జోనల్ పరిధిలోని 5 సర్కిళ్ల పరిధిలో రూ.66.34 కోట్లు వసూలు కాగా, మిగిలిన రూ 39.34 కోట్లు ఈ నెల 30లోపు వసూలు చేసి లక్ష్యాన్ని చేరుకుంటామని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయం

సర్కిళ్ల వారీగా పన్ను వసూళ్లు ఇలా..

- కాప్రా రూ.24.29 కోట్లు లక్ష్యం కాగా. ఇప్పటి వరకు రూ.14.65 కోట్లు వసూలైంది. మరో రూ.9.64 కోట్లు వసూలు చేయాల్సి ఉంది.
- ఉప్పల్‌లో రూ14.50 కోట్లు లక్ష్యం కాగా. రూ.9.51 కోట్లు వసూలైంది. మరో రూ.4.98 కోట్లు వసూలు చేయాల్సి ఉంది.
- ఎల్‌బీనగర్ సర్కిల్- 3లో రూ.23.54 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ.14.79 కోట్లు వసూలైంది. ఇక్కడ లక్ష్యాన్ని చేరుకోవాలంటే రూ.8.75 కోట్లు వసూలు చేయాల్సి ఉంది.
- ఎల్‌బీనగర్ సర్కిల్- 4లో రూ.20.17 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ.12.08 కోట్లు వసూలైంది. ఈ నెలాఖరుకు మరో రూ.8.09 కోట్లు వసూలు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు.
- ఎల్‌బీనగర్ సర్కిల్- 5లో రూ.23.18 కోట్లు లక్ష్యం కాగా, రూ.15.31 కోట్లు వసూలైంది. ఇంకా రూ.7.88 కోట్లు రావాల్సి ఉంది.

లక్ష్యాన్ని చేరుకుంటాం: డీసీలు

ఈ ఆర్థిక సంవత్సరం ఎర్లీబర్డ్ కింద కల్పించిన 5 శాతం రాయితీని ఎల్‌బీనగర్ వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయా సర్కిళ్ల డీసీలు మారుతిదివాకర్, సురేందర్‌రెడ్డి, కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. తమకు ఇచ్చిన లక్ష్యాన్ని ఈ నెల చివరి వరకు పూర్తి చేసేందుకు సిబ్బందితో పాటు తాము భవన యజమానులకు పన్ను చెల్లించేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఘనంగా శ్రీవిజయదుర్గా ఆలయ వార్షికోత్సవం


అమ్మవారి పూజల్లో పాల్గొన్న లింగాల హరిగౌడ్

సైదాబాద్: సైదాబాద్ మాతామైదాన్‌లో కొలువుదీరిన శ్రీవిజయదుర్గా మాతా ఆలయ 18వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది. వేడుకల సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు అన్నదానం చేశారు. పూజల్లో బీజేపీ మలక్‌పేట నియోజకవర్గ సీనియర్ నాయకుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, మురళీధర్, శ్రవణ్‌కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


డ్రైనేజీ పూడికతీత పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె దామోదరం సంజీవయ్యనగర్ బస్తీలో పర్యటించారు. బస్తీలోని డ్రైనేజీలు నిండి రహదారులపై మురుగు పారుతోందని, దాంతో తీవ్ర ఇబ్బందులు పడుతన్నామని బస్తీవాసులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆమె వెంటనే వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడి సిబ్బందిని అక్కడికి రప్పించారు. బస్తీలోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను సిబ్బంది తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, డివిజన్ పరిధిలని పలు ప్రాంతాల్లో దశాబ్దాల క్రితం నాటి డ్రైనేజీ పైప్‌లైన్‌లను త్వరలో ఆధునీకరిస్తామన్నారు.. కార్యకమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

హోంమంత్రి మహమూద్ అలీ



సమావేశంలో ప్రసంగిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

చాదర్‌ఘాట్: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజంఅలీ ఆధ్వర్యంలో అజంపురాలోని ఆజాం ఫంక్షన్‌హాల్‌లో మలక్‌పేట, యాకత్‌పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. కేసీఆర్ భవిష్యత్‌లో ప్రధాని అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, సామస్వప్నాసుందర్‌రెడ్డి, తీగల సునరితారెడ్డి, చైర్మన్ అనితానాయక్, వైస్ చైర్మన్ భూమేష్, జగన్, మారుతి, కామేష్, రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం


బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం, బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను మంగళవారం మన్సూరాబాద్ డివిజన్ ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2018కి ముందు ఎల్‌బీనగర్, నేటి ఎల్‌బీనగర్‌ను ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. నాడు ఎల్‌బీనగర్‌లోని అన్ని చౌరస్తాలు ట్రాఫిక్‌తో అష్టదిగ్బంధం అయ్యి ప్రజలు అవస్థలు పడేవారని గుర్తుచేశారు. నేడు సిగ్నల్స్ రహిత ట్రాఫిక్‌తో ఎల్‌బీనగర్ చౌరస్తాలో రెండు ఫ్లైఓవర్లు, రెండు అండర్‌పాసులు, నాగోలు వద్ద ఫ్లైఓవర్, సాగర్‌రింగ్‌రోడ్డు వద్ద ఫ్లైఓవర్లు, చింతలకుంట చెక్‌పోస్టు వద్ద మరో అండర్‌పాస్‌తో ఎల్‌బీనగర్ రూపురేఖలు మారిపోయాయని స్పష్టం చేశారు. మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ కృషి వల్ల ఇది సాధ్యమైందన్నారు. నాగోలు నుంచి ఎల్‌బీనగర్ చౌరస్తా వరకు మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని తెలిపారు. ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోను కేంద్రప్రభుత్వం పొడిగించి, నిధులు మంజూరుకు రాష్ట్రంలోని కేంద్రమంత్రి, బీజేపీ నేతలు కృషి చేయాలన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం వరద ముంపునకు గురికాకుండా వ్యూహాత్మక నాళాల అభివృద్ధి పథకం కింద కోట్ల రూపాయలతో పనులు చేపట్టామని, త్వరలోనే పూర్తవుతాయని అన్నారు. కార్యక్రమంలో టీఎస్‌ఐడీసీ మాజీ చైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ సుజాతానాయక్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, చెరకు సంగీతప్రశాంత్‌గౌడ్, జీవీ సాగర్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాసరావు, భవానీ ప్రవీణ్, వజీర్ ప్రకాష్‌గౌడ్, నాయకులు జక్కిడి మల్లారెడ్డి, తూర్పాటి చిరంజీవి, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, కొసనం ధనలక్ష్మి, అనంతుల రాజిరెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రాపోలు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్య జయంత్యుత్సవం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్కేపురం డివిజన్ అల్కాపురి కాలనీలోని శృంగేరి శారదా పీఠం-శంకర మఠం ఆలయంలో మంగళవారం జగద్గురు ఆదిశంకరాచార్య జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆలయంలో అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. పూజల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శర్మ పంతులు, భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్యాచ్‌వర్క్‌లు త్వరగా పూర్తి చేయాలి

చైతన్యపురి: కాలనీల్లో జరుగుతున్న రోడ్డు ప్యాచ్ వర్క్‌ను త్వరగా పూర్తి చేయాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. వీవీనగర్ కాలనీలో జరుగుతున్న రహదారుల ప్యాచ్‌వర్క్ పనులను ఆయన పరిశీలించారు. రహదారులు అభివృద్ధి పనుల పేరుతో తవ్వకాలు జరపకుండా చూడాలన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టే ముందే డ్రైనేజీ, తాగునీటి పైపులు వేయాలని, ఒకసారి రోడ్డు వేసిన తర్వాత తవ్వకాలు జరపవద్దని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, స్థానికులు రఘునందన్ జోషి, టింకు, రామనాయక్ పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

దిల్‌సుఖ్‌నగర్: వచ్చే నెల 7న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే బీఎస్పీ తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవై గిరి మహారాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్‌కేపురంలో బీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి పాల్గొనే ఈ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి బీఎస్పీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ ఆర్‌కేపురం డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేష్ ,ఉపాధ్యక్షుడు వీసమ్ రవి, మహిళా నాయకురాలు ప్రియాంక, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు జ్ఞానేశ్వర్, బాలరాజ్, శాలివాహన పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ కొనసాగించాలని ధర్నా

చైతన్యపురి: టీఎస్‌పీఎస్సీ పరీక్షలు పూర్తయ్యే వరకు ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తరగతులు కొనసాగించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జి.ధర్మేందర్ డిమాండ్ చేశారు. చైతన్యపురి వికాస్‌నగర్‌లోని రంగారెడ్డి జిల్లా షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ధర్మేందర్ మాట్లాడుతూ, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీల కారణంగా కొన్ని పరీక్షలు రద్దు కావడం, మరికొన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. మళ్లీ పరీక్షలు నిర్వహించే వరకు స్టడీ సర్కిల్స్ కొనసాగుతాయని మంత్రి కేటీఆర్ ప్రకటించారని, అయితే, ఇక్కడి స్టడీ సర్కిల్‌లోని విద్యార్థులను వెళ్లి పోవాలని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఇదే విషయమై వినతిపత్రాలు సమర్పించినా ప్రయోజనం లేకపోవడంతో దీక్ష చేపట్టామన్నారు. వివిధ నియోజకవర్గాలు, మండలాల నుంచి వచ్చి వసతి గృహాల్లో ఉంటూ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, స్టడీ సర్కిల్‌లో శిక్షణ కొనసాగించేలా సర్క్యులర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పి.లింగం, నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్, ఎల్‌బీనగర్ అధ్యక్షుడు గువ్వల రామకృష్ణ ముదిరాజ్, స్టడీ సర్కిల్ విద్యార్థులు పాల్గొన్నారు.


చైతన్యపురి వికాస్‌నగర్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్ వద్ద నిరసన దీక్ష చేస్తున్న దృశ్యం

మలేరియాపై మరింత అవగాహన అవసరం


మలేరియా నివారణ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: మలేరియాపై ప్రజలకు మరింత అవగహన కల్పించాల్సిన అవసరం ఉందని జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మన్సూరాబాద్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో మలేరియా నివారణ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వారంలో కొంత సమయాన్ని వెచ్చించి ఇంటిలోని పాత సామాన్లు, అనవసరమైన సామగ్రిని తొలగించాలన్నారు. చెట్లకుండీల్లో, పాత వస్తువులు, వాహనాల టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కాలనీవాసులకు కోరారు. దోమల కారణంగా మలేరియా, డెంగీ, చికెన్ గున్యా లాంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశముందని, ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కే పురం డివిజన్ వాసవీ కాలనీలోని అష్టలక్ష్మి ఆలయ 27వ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా 5వ రోజైన మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు నిర్వహించారు. సోమవారం రాత్రి ఆలయంలో శ్రీ లక్ష్మీ నారాయణస్వామి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కల్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయంలో భగవద్రామానుజుల వారి జయంతి (చందనగోష్ఠి) నిర్వహించారు. అనంతరం భక్తుల కోలాహలం మధ్య సింహ వాహన సేవ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాలసర్ప దోషనివారణకు శ్రీవరాహేష్టి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సోమ సురేష్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్‌రెడ్డి, గంప జగన్, ఐతే అంజయ్య గుప్తా, గౌరిశెట్టి అరుణ్, బాలగోపాల్, బొగ్గారపు రవీందర్, దాచేపల్లి శ్రీనివాస్, తమ్మన శ్రీధర్, శ్రీకాంత్ గాండే, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.


కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

మళ్లీ బీఆర్ఎస్‌దే గెలుపు

చైతన్యపురి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీదే గెలుపు అని ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు కోతి నర్సిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శరత్‌చంద్ర, నాగలక్ష్మి, జయశ్రీ, జ్యోతి, స్వప్న, రాపోలు సుధాకర్, సంతోష్‌యాదవ్, కిషన్, అంజయ్య, శ్రీకాంత్, నజీర్, పవన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం డివిజన్‌లో...

డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. బిచినేపల్లి వెంకటేశ్వర్ రావు, రమేష్‌ముదిరాజ్, తులసి శ్రీనివాస్, సన్నీ యాదవ్, ఆనంద్‌గౌడ్, బాలసుందరం పాల్గొన్నారు.

ప్లీనరీకి తరలివెళ్లిన ఆర్కేపురం నేతలు

దిల్‌సుఖ్‌నగర్: పహాడీషరీఫ్‌లో నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశానికి ఆర్‌కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు తరలివెళ్లారు. పార్టీ నాయకులు సాజిద్, రామాచారి, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, లింగస్వామి గౌడ్, గొడుగు శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, శ్యాం గుప్తా, జగిని రమేష్ గుప్తా, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ సునీత రెడ్డి తదితరులు వెళ్లారు.

మూసారంబాగ్‌లో...

మలక్‌పేట: బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మూసారంబాగ్‌లో మాజీ కార్పొరేటర్ తీగల సునరితా అజిత్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెల్లారి రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీ చేపట్టారు. డివిజన్ పరిధిలోని ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ టీ జంక్షన్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఆజమ్ అలీ, మాజీ కార్పొరేటర్లు సునరితారెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.

సైదాబాద్, ఐఎస్ సదన్ డివిజన్లలో,..

సైదాబాద్: సైదాబాద్ ప్రధాన రహదారిపైన, ఫిష్‌మార్కెట్, రెడ్డిబస్తీల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డితో కలిసి యాకుత్‌పురా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ సామ సుందర్‌రెడ్డి జెండాను ఎగురవేశారు.


చైతన్యపురిలో బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా

నాగోలులో...

నాగోలు: నాగోలు చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెర్కు సంగీత ప్రశాంత్‌గౌడ్, సీనియర్ నాయకుడు అనంతుల రాజిరెడ్డి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. నాయకులు సతీష్ యాదవ్, ఈశ్వరయ్యగౌడ్, రాంబాబు, రమేష్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, గౌరి పాల్గొన్నారు.


మన్సూరాబాద్‌లో...


బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ చౌరస్తాలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, ఎలుకొండ రాంకోటి, చంద్రమోహన్, బత్తుల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో...

చంపాపేట: తెలంగాణ సాధన ఉద్యమకారులు రాము, లక్ష్మణ్ సంయుక్త ఆధ్వర్యంలో చంపాపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎల్‌బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఉద్యమకారులు ఈశ్వర్ గుప్తా, కృష్ణగౌడ్, నాగభూషణం, గౌస్, అబీబ్, నాయకులు మహ్మద్, దశరథ, సాయి తదితరులు పాల్గొన్నారు.


మూసారంబాగ్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


సైదాబాద్‌లో జెండాను ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి


నాగోలు చౌరస్తాలో ... మాజీ కార్పొరేటర్ చెర్కు సంగీత, నాయకులు రాజిరెడ్డి, చిరంజీవి తదితరులు


వేడుకలో పాల్గొన్న ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

బీఆర్ఎస్‌ను బొందలో పెట్టే రోజు వస్తుంది: రాంరెడ్డి


ఎస్‌కేడీనగర్‌లోని సమస్యలు తెలుసుకుంటున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

ఎల్‌బీనగర్: ఎన్నికల ముందు ఒక మాట.. ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టే రోజు త్వరలోనే వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. మంగళవారం బీఎన్ రెడ్డినగర్ డివిజన్ ఎస్‌కేడీనగర్, హరిహరాపురం కాలనీలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డిలు మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారని, గతంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇంకేమీ కనపడటం లేదన్నారు. 118 జీఓ ద్వారా ఇప్పటి వరకు ఎల్‌బీనగర్‌లో ఎన్ని రిజిస్ట్రేషన్లు జరగాయో తెలిపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీలిచ్చి, తర్వాత జీఓలు తెచ్చి అందులో మెలికలు పెట్టి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పూర్తి అవగాహనతో ప్రజలకు ఉపయోగపడే జీఓలు తెచ్చిందని, తమ పార్టీ అధికారంలోకి వచ్చాక మళ్లీ అలాంటి జీఓలు తీసుకొస్తామని రాంరెడ్డి, రఘువీరారెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్‌రెడ్డి, వినయ్ పటేల్, శివకుమార్, బోడ రాజశేఖర్, రమేష్‌నాయక్, శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, కిషోర్, సురేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్యామ్‌చరణ్, మంజులరెడ్డి, సంగీత. సౌమ్య, స్వర్ణ మాధవి పాల్గొన్నారు.